
సిద్దిపేట : బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్


గజ్వేల్ మండలం బూరుగుపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి


సిద్దిపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న టీఎస్ ఐఐసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గ్యాదరి బాలమల్లు


సిద్దిపేట : సిద్దిపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు


గజ్వేల్‌లో ఓటు వేసిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి దంపతులు


సిద్దిపేటరూరల్ : చింతమడక పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు ఉదయమే తరలివచ్చిన ఓటర్లు

# ఓటెత్తారు..

■ ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ■ ఓటు హక్కును వినియోగించుకున్న గులాబీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర ప్రముఖులు ■ పోలీసుల భారీ బందోబస్తు ■ జూన్ 4న ఓట్ల లెక్కింపు

**లోక్‌సభ ఎన్నికల మహాసంగ్రామం** సోమవారం ముగిసింది. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. పోలింగ్ ముగిసే వరకు కూడా పలు కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరగా వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో స్వగ్రామంలో గులాబీ అధినేత కేసీఆర్ దంపతులు, సిద్దిపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తన కుంటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇతర ప్రముఖులు వారి స్వగ్రామాల్లో ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. జూన్ 4న ఓట్లను లెక్కించనున్నారు. ఉదయం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లు, వాహనాలు ఏర్పాటు చేయడంతో వారంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మే13


చేర్యాల: జనగామలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి


సిద్దిపేటరూరల్ : రాఘవాపూర్‌లో ఓటు వేసి సిరా గుర్తును చూపుతున్న ఎంపీపీ గన్నమనేని శ్రీదేవిరాంచందర్‌రావు దంపతులు


దుబ్బాక మండలం పోతారంలో ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు


హుస్నాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన మహిళా ఓటర్లు


హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లో ఓటువేసేందుకు వెళ్తున్న వృద్ధులు


సిద్దిపేట : చిన్నకోడూరు మండలం గోనెపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ రగోత్తం రెడ్డి దంపతులు



చేర్యాల : ఓటర్లకు వైద్య సేవలు అందించేందుకు క్యాంపు ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది


సిద్దిపేట :ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి దత్త పుత్రికలు


మిరుదొడ్డి: అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య


కోహెడ :వృద్ధుడి వీల్ చైర్‌లో తీసుకెళ్తున్న వలంటీర్లు


సిద్దిపేట :చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ దంపతులు


ధూళిమిట్టలో ఓటు హక్కును వినియోగించుకున్న గ్రామస్తులు


కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సింగాపురంలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, కుటుంబ సభ్యులు


సిద్దిపేట 42వ వార్డులో ఓటు వేయడానికి వీల్ చైర్‌లో వచ్చిన శతాధిక వృద్ధురాలు కుంచం రాజవ్వ


మద్దూరు : నర్సాయపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ కృష్ణారెడ్డి దంపతులు


హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లో చంటిపిల్లలను ఎత్తుకుని ఓటువేసేందుకు క్యూలో ఉన్న మహిళలు.


కొండపాక(కుకునూరుపల్లి) : దుద్దెడలోని మోడల్ పోలింగ్ స్టేషన్‌లో స్వాగత తోరణం వద్ద కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ, ఓటు వేసి సిరాగుర్తును చూపుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి


అక్కన్నపేట: అంతకపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీవైస్ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు


సిద్దిపేట : జడ్పీహెచ్ఎస్ పొన్నాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ మనుచౌదరి


గజ్వేల్ : ప్రజ్ఞాపూర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న సీపీ అనురాధ, సిబ్బంది


దుబ్బాకటౌన్: దుబ్బాకలో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత దంపతులు, కౌన్సిలర్ పల్లె మీనా, నాయకులు


రాయపోల్‌లో కార్యకర్తలతో పోలింగ్ సరళిని అడిగి తెలుకుంటున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి


హుస్నాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులు


దుబ్బాక మండలం పోతారంలో ఓటేసిన ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి దంపతులు


దుబ్బాకలో ఓటేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి దంపతులు


కొమురవెల్లి: మర్రిముచ్చాలలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ తలారి కీర్తనాకిషన్


తొగుట : వెంకట్‌రావుపేటలో ఓటు వేసిన అనంతరం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జిడిపల్లి రాంరెడ్డి, గ్రామస్తులు


చేర్యాలలో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి దంపతులు


చేర్యాల: నాగపురిలో ఓటు వేసిన ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్ దంపతులు


మద్దూరులో ఓటు హక్కును వినియోగించుకున్న ముస్లిం మహిళలు


మర్కూక్‌లో బారులుతీరిన ఓటర్లు


వర్గల్ : నాచారంలో ఓటేసిన జోష్‌లో యువత

## జిల్లా వ్యాప్తంగా 77.8 శాతం పోలింగ్ నమోదు

సిద్దిపేట అర్బన్, మే 13 : సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి 77.8 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో 76.93, సిద్దిపేట నియోజకవర్గంలో 73.15, దుబ్బాక నియోజకవర్గంలో 81.72, గజ్వేల్ నియోజకవర్గంలో 79.7 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. తుది పోలింగ్ శాతంలో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఓటింగ్ శాతం స్వల్ప తేడా ఉండవచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి మను చౌదరి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాతంగా ముగిసిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు వేసినందుకు ఓటర్లకు, సిబ్బందికి, సహకరించిన ప్రతి ఒక్కరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.


సిరాగుర్తును చూపుతున్న కత్తూరుపల్లి తేజస్విని

## చాలా సంతోషంగా ఉంది..

సిద్దిపేట కమాన్, మే 13 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని విద్యార్థిని కత్తూరుపల్లి తేజస్విని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం సంఘమిత్ర కళాశాలలో తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.

## మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకున్నా..



సిద్దిపేట టౌన్,మే 13 : ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశం భారత దేశం.. మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్నా.. చాలా సంతోషంగా ఉంది. మంచి నాయకుడిని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించింది. ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

–యాసాల రోహన్ సిద్దిపేట ( నల్సార్ యూనివర్సిటీ ఆఫ్‌లా తాత్కాలిక అధ్యక్షుడు)

## రేపు 'మల్లన్న' హుండీలెక్కింపు

చేర్యాల, మే 13 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి హుండీలను ఈ నెల 15న లెక్కింపులు జరుపనున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ సోమవారం తెలిపారు. ఆలయంలోని 28 హుండీలను లెక్కింపులు జరిగిన నగదు, బంగారం తదితర వాటిని బ్యాంకుల జమ చేయనున్నట్లు తెలిపారు. ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్ ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల చేయూత

చేర్యాల, మే 13 : మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన దండు గణేశ్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి 2011–12 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు చేయూతనందించారు. గణేశ్ కుటుంబానికి విద్యార్థులు సోమవారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## కుక్కలదాడి.. 55 గొర్రెలు మృతి

వర్గల్, మే 13 : మండలంలోని అంబార్‌పేటలో వీధికుక్కలు 55 గొర్రెలను పొట్టనబెట్టుకున్నాయి. మరో 20 గొర్రెలు తీవ్ర రక్తం, గాయాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రా మానికి చెందిన బండ సత్యానారాయణ గొర్రెల కాపరి. రోజువారి దినచర్యమాదిరిగానే గొర్రెలను మేతకు తీసుకువెళ్లి రాత్రి సమయంలో ఊరికి దగ్గరలోని తన పశుదొడ్డిలో తోలాడు. రాత్రిభోజనం కోసం ఇంటికి వెళ్లా డు. ఇంతలో భారీ వర్షం రావడంతో సత్యనారాయణ ఇంటివద్దనే ఉండిపోయాయడు. వర్షం తగ్గాక దొడ్డి వద్దకు వెళ్లిచూడగా, 55 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో20 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. సోమవారం విషయం తెలుసుకున్న మండల జడ్పీటీసీ బాలమల్లు యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వేలూరి కృష్ణారెడ్డి బాధితుడిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం సత్యనారాయణనుఆదుకోవాలని డిమాండ్‌చేశారు.